News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :316 | ఖమ్మం | సోమవారం, డిసెంబర్ 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సౌత్ కొరియాలో ఘోర ప్రమాదం
# 179 మంది మృతి

- ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదం
- విమానంలోని 175 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది సజీవ దహనం
- ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయకపోవడమే కారణం!
- ఎయిర్‌పోర్టు మూసివేసిన అధికారులు



దక్షిణ కొరియాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అందులో ఉన్న ఇద్దరు తప్ప అందరూ మరణించారు. ప్రమాద సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులతోపాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదంలో 179 మంది మరణించినట్టు యాంహాప్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్‌కు చెందిన 7సి2216 బోయింగ్ 737-800 విమానం దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయం లో ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. విమానాశ్రయ రక్షణ గోడను ఢీకొని కాలిబూడిదైంది. విమానం ల్యాండింగ్ గేర్‌లో సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. విమానం అంతకుముందే ల్యాండింగ్‌కు ప్రయత్నించి విఫలమైన ట్టు అధికారులు తెలిపారు. ల్యాండింగ్ తర్వాత విమానం రన్‌వే చివరికి వస్తున్నా వేగాన్ని నియంత్రించుకోలేక ఎయిర్ పోర్టు గోడను బలంగా ఢీకొట్టింది.
దీంతో అందులోని ఇంధనం ఒక్కసారి మండిపోయి మంటలు వ్యాపించాయి. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న దాని ప్రకారం విమానం ల్యాండింగ్ సమయంలో గేర్, టైర్లు పని చేయలేదు. ఏదైనా పక్షి ఢీకొనడం వల్ల అవి పనిచేయకపోయి

వివరాలు 2లో..



# రైతు భరోసాకు ఆన్‌లైన్ అప్లికేషన్లు!

- ప్రత్యేక వెబ్‌సైట్ లేదా యాప్ తెచ్చే యోచనలో ప్రభుత్వం
- సాగు భూముల గుర్తింపు కోసం శాటిలైట్, ఫీల్డ్ సర్వే.. చర్చించిన కేబినెట్ సబ్ కమిటీ
- సంక్రాంతి తర్వాత పెట్టుబడి సాయం పంపిణీ
- పక్కదారి పట్టకుండాపకడ్బందీగా ఏర్పాట్లు
- గుట్టలు, రోడ్లకు కాకుండాసాగు భూములకే అందేలా చర్యలు
- అసెంబ్లీలో సభ్యుల నుంచి వచ్చినసలహాలూ పరిగణనలోకి
- సీలింగ్‌పై సీఎంతో చర్చించి నిర్ణయం

రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీకి టెక్నాలజీ సాయాన్ని వాడాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలనే ప్రతిపాదనపై ఆలోచిస్తున్నది. ఇందుకోసం ప్రత్యేక వెబ్ సైట్ లేదా యాప్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నది. రైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదివారం సెక్రటేరియెట్‌లో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పంపిణీ చేస్తామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినందున విధివిధానాలను ఫైనల్ చేసేందుకు కమిటీ భేటీ అయింది. ఇప్పటికే కొన్ని సిఫార్సులను ప్రభుత్వం దృష్టికి కేబినెట్ సబ్ కమిటీ తీసుకెళ్లింది. ఆ తర్వాత అసెంబ్లీలోనూ పెట్టుబడి సాయంపై చర్చించారు. అందులో వచ్చిన సలహాలు, సూచనలకు తగ్గట్టు ఇంకొంత సమగ్రంగా ఆదివారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో చర్చించారు. ఇందులో రైతు భరోసా పొందాలనుకునేవారి నుంచి అప్లికేషన్లు తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది.

వివరాలు 2లో..

## భయపడకండి.. మా ప్రాజెక్ట్‌తో ముప్పు లేదు



టిబెట్‌లోని బ్రహ్మ పుత్ర నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యామ్‌ను నిర్మించాలనే తన ప్రణాళికను చైనా సమర్థిం చుకుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో దిగువనున్న దేశాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. నది నీరు ప్రవహించే పరిసర రాష్ట్రాల్లో భద్రత సమస్యలు దృష్టిలో ఉంచుకునే నిర్మాణం చేపడతానని స్పష్టం చేసింది. ఇందుకు దశాబ్దాలుగా అధ్యయనం చేసినట్టు పేర్కొంది. బ్రహ్మపుత్ర నదిపై టిబెట్‌లోని భారత సరిహద్దుకు సమీపంలో నెలకొల్పనున్న ఈ భారీ డ్యామ్ నిర్మాణానికి ఈ నెల 25న చైనా ఆమోదం తెలిపింది.దీనిపై భారతదేశం, బంగ్లాదేశ్

వివరాలు 2లో..

## ఎట్టి పరిస్థితుల్లో ఢిల్లీలో బీజేపీని గెలవనివ్వం




అసెంబ్లీ ఎన్నికల కు మరో రెండు నెలల సమయం ఉండగా నే ఢిల్లీలో పొలిటికల్ హీట్ పెంచుకు తున్నారు ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్. ఓ వైపు ఎన్నికల ప్రచారంలో దూసుకుపో తూనే.. మరోవైపు ప్రత్యర్థులు బీజేపీ, కాం గ్రెస్ పార్టీలపై విరుచుకుప డుతు న్నారు. ఆకట్టుకునే పథకాలు ప్రకటిస్తూ ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం (డిసెంబర్ 29) ఢిల్లీలో ప్రచా రం నిర్వహించిన కేజ్రీవాల్ ఓటర్ల జాబితా వివాదంపై బీజేపీని టార్గెట్ చేస్తూ హాట్ కామెంట్స్ చేశారు.

వివరాలు 2లో..



## ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...
# చంద్రబాబు సమీక్ష

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నీటిపారుదల శాఖపై సమీక్ష
- ప్రతి ఎకరాలకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- సముద్రంలో వృధాగా కలిసే నీటిని మళ్లించే బృహత్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- కేంద్రం సాయం తీసుకోవాలని నిర్ణయం

వివరాలు 2లో..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో నీటిపారుదల శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్ల ఇచ్చి... రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు భారీ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుందని, పోలవరంతో ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కూడా లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు తెలిపారు. గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటి నుంచి 280 టీఎంసీలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా...

# ఏపీ కొత్త సీఎస్‌గా విజయానంద్ ఖరారు

- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఈ నెల 31తో ముగియనున్న ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ పదవీ కాలం
- ఆయన స్థానంలో నూతన సీఎస్‌గా విజయానంద్ నియామకం
- 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి విజయానంద్
- ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

ఏపీ ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలం ఈ నెల 31తో ముగియనుంది. దాంతో నూతన సీఎస్‌గా విజయానంద్‌ను సర్కార్ నియమించింది. బుధవారం నాడు మధ్యాహ్నం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈయన వచ్చే ఏడాది నవంబర్ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. కాగా, విజయానంద్ ఇంతకుముందు 2022లో ఏపీ జెన్ కో ఛైర్మన్‌గా.. 2023 ఏప్రిల్ నుంచి ఏపీ ట్రాన్స్ కోకు సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.



# సైబర్ క్రైంలో 247 కోట్లు ఫ్రీజ్
## తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ రిలీజ్..

- ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐకి లేఖ రాశాం
- పోలీసుల ఆత్మహత్యల నివారణకు ఫ్యామిలీ కౌన్సెలింగ్
- తెలంగాణను జీరో డ్రగ్స్ స్టేట్ గా మారుస్తం
- వార్షిక నివేదిక వెల్లడించిన డీజీపీ జితేందర్


- రాష్ట్రవ్యాప్తంగా 9.87% పెరిగిన క్రైమ్ రేట్
- మొత్తం 2,34,158 కేసులు నమోదు

వివరాలు 2లో..




## జనవరి విడుదల.. వచ్చే నెలలోనే కులగణన సర్వే రిపోర్ట్ బయటకు

- ఎస్సీ వర్గీకరణ కమిషన్ రిపోర్ట్ కూడా.. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రకటన
- రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు.. జాబ్ నోటిఫికేషన్లు అప్పుడే



కొత్త ఏడాది మొదటి నెలలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేయనున్నది. ముఖ్యమైన, సున్నితమైన అంశాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయాలు ప్రకటిస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ప్రధానంగా వచ్చే నెలలోనే కుల గణన సర్వే రిపోర్ట్‌ను ప్రభుత్వం రిలీజ్ చేయనున్నది. దాంతోపాటు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం

వివరాలు 2లో..

# రైతు భరోసాకు ఆన్‌లైన్ అప్లికేషన్లు!

- మొదటి పేజి తరువాయి

అప్లికేషన్లు తీసుకొని, సీసీఎల్ఏ డేటాతో పోల్చి!

ఎలాంటి చిక్కుముడులు లేకుండా.. కేవలం రైతు పేరు, గ్రామం, మండలం, జిల్లా, పట్టాదారు పాసు పుస్తకం నంబర్, ఫోన్ నంబర్ వివరాలతో ఆన్‌లైన్‌లో సింపుల్ అప్లికేషన్ పెడితే ఎలా ఉంటుందనే దానిపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో చర్చించారు. ఒక వెబ్ సైట్ తో పాటు ప్రత్యేక యాప్‌ను తీసుకురావాలని ప్రభుత్వానికి రికమెండ్ చేయనున్నట్లు తెలిసింది. దీని వల్ల ప్రజాప్రతినిధులు, ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు, ఇతర బిజినెస్‌మెన్‌లు రైతు భరోసాకు అప్లై చేసుకుంటారా లేదా అన్నది తేలనుంది.

గతంలో రైతు బంధు కోసం పెట్టిన 'గివ్ ఇట్ అప్'తో పెద్దగా ఉపయోగం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. అదే సమయంలో అప్లై చేసుకున్న భూముల్లో కొండలు, గుట్టలు, హైవేలు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రభుత్వ అవసరాలకు తీసుకున్న భూములకు రైతు భరోసా కోసం ఎవరైనా అప్లై చేసుకుంటున్నారా ? కూడా తేలిపోతుందని.. ఆ భూములను కూడా అగ్రికల్చర్ నుంచి తీసేసి నోషనల్ ఖాతాలోకి మార్చేందుకు చాన్స్ ఉంటుందని భావిస్తున్నారు. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్న తర్వాత ఆ వివరాలను సీసీఎల్ ఏలోని డేటాతో సరిపోల్చి ఇస్తే ఎలాంటి అక్రమాలకు తావుండదని.. సాగు భూములకు, అర్హులైన వారికే అందుతుందని కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారు.

**రెండు విధాలా సర్వే**

సాగు చేసిన , పంటలు సాగయ్యే భూములకే పెట్టుబడి సాయం అందించేందుకు రెండు దశల్లో వెరిఫికేషన్ నిర్ధారించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలిసింది. ఒకటి శాటిలైట్ సర్వేతో, రెండోది ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా చేపట్టాలని భావిస్తున్నారు. పంటలు వేస్తున్న భూములా ? లేక కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలున్న భూములా..? అని గుర్తించేందుకు శాటిలైట్ టెక్నాలజీని వాడుకోనున్నారు. సీజన్ ప్రారంభమైన తర్వాత పెట్టుబడి సాయం చేస్తున్నందున.. అంతకు ముందు సీజన్లలో ఉన్న శాటిలైట్ ఇమేజ్‌లను తొలుత పరిగణనలోకి తీసుకుంటారు.

ఆ తర్వాత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), కొత్తగా గ్రామాల్లో నియమించనున్న గ్రామ పాలనాధికారులు సంయుక్తంగా కలిసి ఫీల్డ్ సర్వే చేపట్టి.. పంటలు వేశారో లేదో చెక్ చేయడం, ఏదైనా పంట వేసే అవకాశం ఉంటుందా లేదా అన్నది నిర్ధారించడం వంటివి చేపట్టాలని కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే గత ప్రభుత్వం 2018%-%19 నుంచి 2022%-%2023 వరకు రూ. 22,600 కోట్ల రైతుబంధు నిధులను సాగులోలేని భూములకు చెల్లించిందని ప్రస్తుత ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి సాయం పక్కదారి పట్టకుండా.. సాగు భూములకే రైతు భరోసా ఇవ్వాలని తాము భావిస్తున్నట్లు స్పష్టం చేసింది.

**ఎన్ని ఇబ్బందులున్నా ముందుకెళ్తాం: డిప్యూటీ సీఎం భట్టి**

ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు ముందుకు వెళ్తామని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ. 72,659 కోట్లు కేటాయించామని తెలిపారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ను ఇది తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్‌ను అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. రైతు బీమా పథకం కింద రైతుల తరఫున ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు. 2024%-%25లో రాష్ట్రంలో లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. సన్న వడ్లకు ప్రతి క్వింటాకు రూ. 500 బోనస్ గా చెల్లిస్తున్నామన్నారు. కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎంతో చర్చించాక సీలింగ్‌పై నిర్ణయం!**

ఒక్క రైతుకు ఎంత భూమి ఉన్నా ఆ మొత్తం భూమికి రైతు భరోసా ఇవ్వాలా లేక కొన్ని ఎకరాలకు సీలింగ్ పెట్టాలా అనే దానిపై రకరకాల అభిప్రాయాలు కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి వచ్చాయి. అసెంబ్లీలో చర్చ సందర్భంగా కూడా కొందరు ఎమ్మెల్యేలు 10 ఎకరాలకు సీలింగ్ పెట్టాలని.. కొందరు అవసరం లేదని.. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు 15 ఎకరాల వరకు లిమిట్ ఉండాలని సూచనలు చేశారు. జిల్లాల్లో కేబినెట్ సబ్ కమిటీ చేపట్టిన అభిప్రాయ సేకరణలో ఏడున్నర ఎకరాలు లేదా పది ఎకరాలకు సీలింగ్ పెట్టాలనే సూచనలు వచ్చాయి. ఆదివారం కేబినెట్ సబ్ కమిటీలోనూ దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించాకే ఎన్ని ఎకరాలకు సీలింగ్ పెట్టాలనేది ఫైనల్ చేయనున్నారు. అదేవిధంగా.. ఎకరాకు ఎంత మొత్తం ఇవ్వాలనే దానిపైనా చర్చించారు.

# సైబర్ క్రైంలో 247 కోట్లు ఫ్రీజ్

తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 9.87 శాతం కేసులు పెరిగాయని డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఇయర్ ఎండింగ్ సందర్భంగా ఆదివారం (డిసెంబర్ 29) తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,34,158 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మైనర్ ఘటనలు మినహా రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని స్పష్టం చేశారు. జీరో డ్రగ్స్ స్టేట్‌గా తెలంగాణను నిలపాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 85 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామని.. రాష్ట్రవ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. 142.95 కోట్ల విలువ చేసే 20 టన్నుల డ్రగ్స్ సీజ్ చేశామని చెప్పారు. 48 డ్రగ్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని వెల్లడించారు.

తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ క్రైం నేరాలు భారీగా పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తంగా 25,184 సైబర్ క్రైం కేసులు నమోదు కాగా.. 2023తో పోలిస్తే 43.33 శాతం మేర సైబర్ క్రైం నేరాలు పెరిగాయన్నారు. దేశంలోనే తొలిసారి రూ. 2.42 కోట్ల నగదు సైబర్ నేరగాళ్ల నుంచి విడిపించామని చెప్పారు. 2024లో 547 మంది ఎస్ఐలు, 12,338 మంది కానిస్టేబుళ్ల నియామకం చేపట్టామన్నారు.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...

# చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజి తరువాయి

కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు కార్యచరణ తీసుకువస్తున్నట్టు వివరించారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు

**ప్రాజెక్టు వివరాలు**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టీఎంసీల నీటిని వినియోగించవచ్చు.

దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్దం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, %వా=దీజ%, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

**కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలు**

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు.

# జనవరి విడుదల.. వచ్చే నెలలోనే కులగణన సర్వే రిపోర్ట్ బయటకు

- మొదటి పేజి తరువాయి

తీసుకోనున్నది. అలాగే, ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన వన్ మ్యాన్ కమిషన్ కూడా వచ్చే నెలలోనే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించనున్నది.

దీని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేపట్టి.. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ఈ రిపోర్ట్ వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్తగా నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు రెడీగా ఉన్నాయి. వీటితోపాటు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత లబ్ధిదారులను ఎంపిక చేసి.. ఇండ్లకు ముగ్గు పోయడం వంటి ముఖ్యమైన నిర్ణయాలన్నీ జనవరి నెలలో ఉండడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

**కుల గణన, ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్స్ సిద్ధం!**

కుల గణన సర్వేలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఇండ్ల నుంచి దాదాపు 97 శాతం మేర వివరాలు సేకరించినట్టు తెలిసింది. ఈ డేటా మొత్తం డిజిటలైజేషన్ చేశారు. ఇప్పుడు రిపోర్ట్ తయారు చేస్తున్నారు. అన్ని వివరాలు కాకుండా.. అవసరమైన వాటిని ప్రభుత్వం బయట పెట్టనున్నది.

ఇక బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు కూడా ఎంత వరకు సమాచారం అవసరం పడుతుందో అంతే ఇవ్వనున్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రానున్నది. ఇదిలా ఉంటే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

ఈ కమిషన్ కూడా జనవరిలోనే రిపోర్ట్ ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ వచ్చిన తర్వాతే కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎస్సీ వర్గీకరణపై రిపోర్ట్ వచ్చాక.. కొత్త రోస్టర్‌తో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చేందుకు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. జనవరిలో ప్రక్రియ పూర్తయితే ఫిబ్రవరి నెల మొదటి వారంలోనైనా ఇచ్చే చాన్స్ ఉందని అంటున్నారు.

ఇదే నెలలో మరో మూడు..

గత కొంత కాలంగా నానుతూ వస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటివి కూడా జనవరిలోనే మొదలు కానున్నాయి. రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని సంక్రాంతి తర్వాత ఇవ్వనున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల వడపోత నడుస్తున్నది. అందులో నుంచి అర్హుల్లో మొదటి విడత లబ్ధిదారుల లిస్ట్ ను రిలీజ్ చేయనున్నారు.సంక్రాంతి తర్వాత వచ్చే మంచి రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. వీటితోపాటు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా వచ్చే నెలలోనే మొదలుపెట్టనున్నారు. వీటన్నింటికి సంబంధించి త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిసింది.

## తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు

ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

## భయపడకండి.. మా ప్రాజెక్టుతో ముప్పు లేదు

- మొదటి పేజి తరువాయి

ఆందోళనలను లేవనెత్తాయి. ఈ డ్యామ్ నిర్మాణం పూర్తయితే నది ప్రవాహంపై చైనాకు నియంత్రణ వస్తుందని, యుద్ధ సమయాల్లో పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేయడానికి అవకాశం ఉంటుందని భారత్ పేర్కొంది. అలాగే, బంగ్లాదేశ్ లో సరిహద్దు ప్రాంతాలను వరదలు ముంచెత్తుతాయని ఆ దేశం ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ఈ అంశంపై శుక్రవారం చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందించారు. ఈ డ్యామ్ విషయంలో ఎలాంటి భయాందోళనలు పెట్టుకోవద్దని ఆమె సూచించారు.

## ఎట్టి పరిస్థితుల్లో ఢిల్లీలో బీజేపీని గెలవనివ్వం

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందే దేశ రాజధానిలో ఓటర్ల జాబితాను తారుమారు చేయడానికి బీజేపీ 'ఆపరేషన్ లోటస్' ప్రారంభించిందని.. డిసెంబర్ 15వ తేదీ నుండి కమలం పార్టీ ఈ ఆపరేషన్ ప్రారంభించిందని ఆరోపించారు కేజ్రీ. 'నేను పోటీ చేయనున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో డిసెంబర్ 15 నుంచి బీజేపీ ఆపరేషన్ కమలం కొనసాగుతోంది. ఈ 15 రోజుల్లో వారు 5,000 ఓట్లను తొలగించడానికి, 7,500 ఓట్లను చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నారు' అని పేర్కొన్నారు. అసెంబ్లీలోని మొత్తం ఓటర్లలో సుమారు 12 శాతం మంది ఓటర్లను తారుమారు చేస్తుంటే ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని బీజేపీని ప్రశ్నించారు కేజ్రీవాల్. తప్పుడు పద్ధతుల్లో ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని బీజేపీ కోరుకుంటోందని.. కానీ ఢిల్లీ ప్రజలు దాన్ని జరగనివ్వరని అన్నారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఉపయోగించిన వ్యూహాలను ఇక్కడ పని చేయవని.. ఢిల్లీలో ఎట్టి పరిస్థితుల్లో బీజేపీని గెలనివ్వబోమని హాట్ కామెంట్స్ చేశారు.

## సౌత్ కొరియాలో ఘోర ప్రమాదం 179 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

ఈ ఘోర విషాదంపై దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ స్పందించారు. అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలకు మార్గదర్శకాలు, ఆదేశాలు జారీచేశారు. ప్రమాదం కారణంగా ముయాన్ ఎయిర్‌పోర్టును మూసివేశారు.

## కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మరణం... విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్

కాకినాడ వద్ద సముద్ర తీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్లు చనిపోయిన స్థితిలో కొట్టుకువస్తుండడం, కొన్ని తాబేళ్లు తీరంలో మృత్యువాత పడుతుండడం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు.

కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మరణాలపై విచారణ చేపట్టాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అరుదైన జాతికి చెందిన ఆ తాబేళ్ల మరణానికి కారణాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ఆలివ్ రిడ్లే తాబేళ్ల మరణానికి కారకులపై చర్యలు తీసుకోవాలని పవన్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు.

## రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చేది కాంట్రాక్టర్లే: పయ్యావుల

### గత ప్రభుత్వం కాంట్రాక్టర్ల వ్యవస్థను చంపేసిందన్న పయ్యావుల

### తమ ప్రభుత్వం కాంట్రాక్టర్లను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తోందని వెల్లడి

### ప్రాధాన్యత ప్రకారం అందరికీ బిల్లులు చెల్లిస్తున్నామని వివరణ

రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చేది కాంట్రాక్టర్లేనని, అలాంటి కాంట్రాక్టర్ల వ్యవస్థను గత ప్రభుత్వం చంపేసిందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లను దోచేస్తే, తమ ప్రభుత్వం వారిని అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రభుత్వ పథకాలను రద్దు చేసిందని ఆరోపించారు. ఏపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 74 కేంద్ర పథకాలను పునరుద్ధరించినట్టు పయ్యావుల తెలిపారు. ప్రాధాన్యత ప్రకారం అన్ని కంపెనీలకు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. త్వరలో కార్పొరేషన్లకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తామని వివరించారు. వైసీపీ సర్కారు రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని పక్కదారి పట్టించిందని ఆరోపించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల మేర అప్పు ఉందని, ప్రతి నిమిషానికి పరిస్థితులు అంచనా వేసుకుని జాగ్రత్తగా పాలన చేయాల్సి వస్తోందని వివరించారు.

# నెహ్రూ కప్ కు ప్రభుత్వ గుర్తింపుకు కృషి చేస్తా.

- భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.
- నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 29,** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 29 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతదేవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. నెహ్రూ కప్ వ్యవస్థాపకు లు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా భద్రాచలంలో నిర్వహిస్తున్న నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు పెద్ద రికార్డునే సృష్టించింది అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా నెహ్రూ క్రికెట్ పోటీలకు అధికారిక గుర్తింపునకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇన్నాళ్లపాటు భారత తొలి ప్రధాని పేరు మీదుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని, నెహ్రూ కప్ నిర్వహకులను ఆయన ఎంతగానో ప్రశంసించారు. ముమ్ముందు కూడా ఈ పోటీలు నిర్వహించాలని తద్వారా ఈ ప్రాంత యువతి,యువకులు క్రికెట్ క్రీడలో రాణించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. టాయిలెట్స్, లైటింగ్, జిమ్, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తానే చర్యలు తీసుకుంటానన్నారు.
ఐటిసి బిపిఎల్ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు నిర్వాహకులు అభినందనీయులన్నారు. మూడు దశాబ్దాలుగా ఈ టోర్నమెంట్ జరపటం ప్రశంసనీయమన్నారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు వల్లూరు పల్లి వంశీ మాట్లాడుతూ ఇటువంటి చక్కని టోర్నమెంట్ కు తమ సంస్థ అమూల్య సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. టిడిపి నాయకులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ దేశంలోనే భద్రాచలంలో జరిపే నెహ్రూ కప్ కు ఒక పెద్ద చరిత్ర ఉందని, ఈ టోర్నమెంటు భద్రాచలానికి శోభ తెచ్చింది అని అన్నారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ 1994 నుంచి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, దీని విజయవంతాని కి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో పాటు, పట్టణంలో ఉన్నటువంటి క్రికెట్ అభిమానులు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మూడు దశాబ్దాలుగా టోర్నమెంట్ జరపటం తమకు ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్ బాబు మాట్లాడుతూ నెహ్రూ కప్ ను ఎంతో క్రమ శిక్షణగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బి హరిచంద్ర నాయక్, పట్టణ ప్రముఖులు చారుగుళ్ల శ్రీనివాస్, బాచినేని రామకృష్ణ, గోళ్ళ భూపతి రావు, బిల్లిపెల్లి రంగారెడ్డి, బి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్ బాబు, ప్రముఖ కవయిత్రి చిట్టినేని లలిత, నెహ్రూకప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు , కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, విద్యాసాగర్, బాలమురళీకృష్ణ, న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఉదయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

- విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 29 :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద అన్నారు. వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతతో మెలిగేలా చూస్తున్నానన్నారు. ఆదివారం ఉదయం కేజీహెచ్ తన కార్యాలయంలో 2024 కు సంబంధించి కేజీహెచ్ సేవలు, అభివృద్ధి పనుల పై మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత కేజీహెచ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, క్యాన్సర్ చికిత్స కు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ సేవలు ఉచితంగా అందించబడుతున్నాయని పేర్కొన్నారు. సేవా లోపాలను సరిచేసే దిశగా చర్యలు చేపట్టామని, ఎవరైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే 0891-2590102, 0891-2590100 నెంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ మేరకు రోగుల సహాయకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## మంచి నీటి సమస్య కు శాశ్వత పరిష్కారం కందుల నాగరాజు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 29 :** స్థానిక 32వ వార్డులో నెలకొన్న మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తున్నట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్ట్ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.వార్డులో మంచినీటి సమస్య నెలకొన్న కృష్ణా గార్డెన్స్ ప్రాంతానికి ఆయన సంబందిత అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించి అక్కడ పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ
వార్డులో కొన్ని ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ కోలాప్స్ కావడంతో ఆ నీరు మంచి నీటి కొళాయిలతో కలిసిపోవడంతో స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని సంబంధిత జివిఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లినట్లు చెప్పారు.ఇక్కడ నెలకొన్న మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
పూర్తి స్థాయిలో కొత్త కుళాయిలు వేయనున్నట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఈ.ఈ డి.మురళి కృష్ణ, కెవిఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కుట్ట కార్తీక్ కు సీపీ సన్మానం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 29 :** ప్రతి ఒక్కరు కూడా కుట్ట కార్తీక్ మాదిరిగా సమాజం లో జరుగుతున్న సంఘట నలపై స్పందించి పోలీసులకు సహకరించాలని నగర పోలీస్ కమిషనర్ శంఖ్బత బాగ్చి కోరారు. ఈనెల 29వ తేదీన ఓల్డ్ ఐటిఐ జంక్షన్ వద్ద జరిగిన యాసిడ్ దాడి ఘటనలో బాధితులకు తక్షణమే స్పందించి హాస్పిటల్ కి తీసుకువెళ్లి తగు వైద్య సహాయం చేసినటువంటి పనికి గుర్తించి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖత బాగ్చి, టిడిపి నేత కుట్ట కార్తిక్ను శనివారం శాలువా కప్పి సన్మానించారు. తనను సర్టిఫికెట్తో గౌరవించిన పోలీస్ కమిషనర్ కు కుట్టకార్తిక్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ పెన్షనర్ల యొక్క జీవోలు తదితర అన్ని విషయాలు కూలంకషంగా ఈ డైరీ యందు పొందుపరిచి ఉన్నాయని కావున ఈ డైరీ ని ప్రతి ఒక్క పెన్షనరు తీసుకోవలసి నటువంటి అవసరం ఎంతైనా ఉందని డైరీలో అనేక విషయాలు పొందుపరచడం వల్ల ప్రతి పెన్షనర్ కు కరదీపికగా ఉపయోగపడుతుందని కావున తప్పని సరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకొనుట ఎంతైనా అవసరం అన్నారు అలాగే మీ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని తెల్ల వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్య నారాయణ , డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐలయ్య, ఐ వి సత్యనారాయణ, బి రాజు, అక్కయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, వెంకటరెడ్డి, నవాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనభా కు తగినంతగా రాజకీయ అవకాశాలు బిఎస్పీ లక్ష్యం.

- బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శిగా కొండా కౌశిక్ నియామకం.
- సామల ప్రవీణ్ చర్ల మండల ఇన్ చార్జ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,** జనాభాకు తగిన విధంగా రాజకీయ అవకాశాలను బహుజన్ సమాజ్ పార్టీ అందిస్తుందని భద్రాచలం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి,చర్ల మండల ఇన్ చార్జ్ సామల ప్రవీణ్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అద్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆద్వర్యంలో చర్ల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బిఎస్పీ పార్టీలో చేరిన కొండా కౌషిక్ ను నియమించారు. ఈ సందర్బంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామల ప్రవీణ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మతమైనారిటీ ,ఆదిపత్య వర్గాలలోని పేదలకు జనాభా ప్రాతిపదికన విద్య,ఉద్యోగ, ఉపాది, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు బహుజన్ సామజ్ పార్టీ ఏర్పాటు అయిందని బహుజనులు ఈ విషయాన్ని గ్రహించి బహుజన రాజ్యాధికార ఉద్యమం లో బిఎస్పీ తో కలిసి నడవాలని పిలుపు నిచ్చారు.మండల ప్రధాన కార్యదర్శిగా మండల అద్యక్షుడు చల్లగుండ్ల సతీష్ చౌదరి చేతుల మీదుగా నియమించబడ్డ కొండా కౌషిక్ మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన భాధ్యత ను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి,బహుజన రాజ్యాధికార సాకారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.


## గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న బడికల శంకరమ్మ.

- ప్రపంచ శాంతి దూత ప్రొఫెసర్ మధు క్రిషన్ చే ప్రదానం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 29,** ది అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం రాజ మహేంద్రవరం లోని హోటల్ రివర్ బే నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత ది అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగా చేస్తున్నా రోగుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను శ్రద్ధను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మెడికల్ బడికల శంకరమ్మకు గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు 2024 అంతర్జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, విద్యా వేత్త డా. మహాలక్ష్మి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 29,** కొత్తగూడెం పట్టణం 11 వార్డు చిట్టిరామవరం తండా నందు ఆంజనేయ స్వామి దేవాలయంలో గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఇరుముడి కార్యక్రమం లో సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు 11 వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా భూక్యా శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమము ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించిన అయ్యప్ప స్వాములకు అభినందించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో ఉండాలని అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖ సంతోషాంగా జీవించాలనీ మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బానోత్ గణేష్ నాయక్ బాలాజీ మాలోత్ వీరన్న మాలోత్ చిన్న కృష్ణ తదితర స్వాములు పాల్గొన్నారు

## నేడు గిరిజన దర్బార్.

- అన్ని శాఖల ఐటీడీప యూనిట్ అధికారులు హాజరుకావాలి.
- ఐటీడీప ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29.** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యల కు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# పాల్వంచ లో జరిగిన మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**పాల్వంచ మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సీ ఎమ్ ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ ను శనివారం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా కొత్వాల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు క్యాంటీన్ లు ఏర్పాటు చేసి ప్రత్సాహిస్తున్నదని కొత్వాల అన్నారు.



## సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ధర్మసాగర్ కి చెందిన ఆవుల.తిరుపతి యాదవ్



**సీకే న్యూస్ డిసెంబర్ 29 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఆవుల.తిరుపతి యాదవ్ ఇటీవల హన్మకొండ స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొని అత్యంత మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక్కయ్యారు.నిరుపేద కుటుంబంలో ఉన్నా కూడా, మంచి స్థాయికి ఎదగాలనె కృషి, కోరిక,సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేందుకు ఇది ఒక మంచి నిదర్శనం .

## లకావత్ గిరిబాబు పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు తల్లి లకావత్ లక్ష్మీ మరణించడంతో జూలూరుపాడు మండలంలోని మాచినేనిపేట తండా గ్రామంలో లకావత్ లక్ష్మీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి లకావత్ గిరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ , మాజీ సోసైటీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి , యదలపల్లి వీరభద్రం, మాజీ జడ్పీటీసీ భూక్య కళావతి ) (సేవా), బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు, సొసైటీ డైరెక్టర్లు లకావత్ హేమ్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్, మాజీ సర్పంచులు భూక్య రాములు మరియు వివిధ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరుల పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ కు ఘన సన్మానం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదగా



**సి కె న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 29 :**హైదరాబాద్ లోని కాచిగూడ అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య చేతుల మీదుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గండేటి విజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించడం జరిగింది

## అన్ని దానాల కంటే రక్తదానం మిన్న



**సీకే న్యూస్ డిసెంబర్ 29 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని డీసీసీబీ డైరెక్టర్, ధర్మసాగర్ మండల ప్రాథమిక వ్యవసాయ కో అపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు గుండ్రేడ్డి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనవరి 1న ఆయన పుట్టినరోజు సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుష్మిత గార్డెన్ లో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదాతలకు సర్టిఫికేట్ లు, పండ్లు, రసాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం ఉన్నతమైనదని అన్నారు. మీరు చేసే రక్తదానం ఒకరి ప్రాణాలను కాపాడుతుందని అలాంటి సందర్భాలల్లో రక్తదాతలు ప్రాణాదాతలుగా నిలుస్తున్నారని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇంతమంది రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మెగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన సుమారు 100 మంది దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాసశివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడి లో "రుద్రహెూమం".

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**మాసశివరాత్రి ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశము ల మేరకు "రుద్రహెూమం" ఆలయ ఆవరణలోని యాగశాల లో నిర్వహించ బడినది. ముందుగా మేళతాళాల తో, వేద మంత్రాలతో అమ్మవారి, స్వామి వారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాల కు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహెూమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించ బడినది. ఇట్టి రుద్రహెూమం లో ఏడుగురు (7) దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహెూమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనం తో పాటు శేషవస్త్ర ప్రసాదము అందచేశారు. ఇట్టి రుద్రహెూమము లో కొత్తగూడెం సొసైటీ సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ కూచిపూడి జగన్ - మయూరి దంపతులు పాల్గొన్నారు

పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్న ప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహెూర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్ల ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆదేశముల మేరకు సిబ్బంది పర్యవేక్షించినారు.

## గోమాత సకల దేవతలతో సమానం

**సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంనకు ఒక ట్రాక్టర్ వరిగడ్డి దానం ఇవ్వడం చేయడం జరిగింది**

**దానం ఇచ్చిన వారు పరిగి రోడ్డు భవాని సిల్డ్ సిమెంట్ షాప్ యజమాని ముఖేష్ మార్వాడి**



**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 29:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు కోసం ఒక ట్రాక్టర్ వరిగడ్డి దానం ఇవ్వడం జరిగింది. అలాగే గోరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. అలాగే సకల దేవతలకు నిలయమైన గోమాత శాలయందు ఎంతో పుణ్యం చేసుకుంటే కానీ ఈ అవకాశం మనకు రాదు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సకల దేవతలకు శుభాశీస్సులు పొందాలి ఒక ట్రాక్టర్ వరిగడ్డి దానం చేసినవారు షాద్ నగర్ పట్టణానికి చెందినవారు ముఖేష్ మార్వాడి. భవాని సిల్డ్ సిమెంట్ షాప్ యజమానీ. అతని 6 వార్డు కౌన్సిలర్ లత శ్రీ శ్రీశైలం గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు...

## యాదగిరిగుట్ట క్యూ లైన్ గ్రి లేలో ఇరుక్కున్న బాలుడి తల



**సికే న్యూస్ డిసెంబర్ 29..** యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట పై దర్శన క్యూ లైన్ గ్రిల్ లో బాలుడి తల ఇరుక్కుంది. తోటి భక్తులు గమనించి గ్రిల్ నుంచి బాలుడి తలను జాగ్రత్తగా బయటకు తీయడం తో ప్రమాదం తప్పింది. బాలుడిది బోడుప్పలగా భక్తులు తెలిపారు. తల గ్రిల్ లో ఉన్నంతసేపు బాలడు నొప్పి తో తల్లడిల్లా డు. భక్తులు రాడ్లను పక్క కు జరిపి బయటకు తీయడం తో అండా ఊపిరి పీల్చు కు న్నారు.

## సిరిపురపు రాములు దశ దిన కర్మ



**సి.కె.న్యూస్ బూర్గంపహడ్ ప్రతినిధి షౌకత్ అలి:**బూర్గంపహడ్ గ్రామంలో ఇటీవలికాలంలో సిరిపురపు ప్రసాద్ తండ్రి బూర్గంపహడు గ్రామ మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న మామ సిరిపురపు రాములు ఇటీవల కాలంలో మరణించారు. దీని సందర్భంగా ఈరోజు బూర్గంపహాడ్ గ్రామంలో సిరిపురపు రాములు గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బి. ఆర్ .ఎస్ .పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మరియు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొనడం జరిగినది. బూర్గంపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సిరిపురపు. స్వప్న ప్రసాద్ లను పరామర్శించి కీర్తిశేషులు సిరిపురపు రాములు గారికి శ్రద్ధాంజలి వహించారు.

## అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది.

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**అత్యంత నియమ నిష్టలతో 41 రోజులు చేపట్టే అయ్యప్పస్వామి దీక్ష ఎంతో కఠినమైనదనీ, పవిత్రమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్‌లి ల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెల్లవారు ఝామున సూర్యోదయానికి ముందే లేచి, చన్నీటి స్నానమా చరించడంతో రోజంతా ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఒక్క పుట భోజనంతో ఆరోగ్యం బాగా ఉంటుందన్నారు. అయ్యప్ప స్వామి దీక్షతో సంపూర్ణ ఆరోగ్య%జ%వంతులవుతారని కొత్వాల అన్నారు.

పాల్వంచ మార్కెట్ లో మహా పడిపూజలో పాల్గొన్న కొత్వాల దంపతులు

శనివారం పాల్వంచ శాస్త్రి రోడ్ లోని వ్యాపారస్తులు గూడెపు లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రేత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ బరిపటి వాసుదేవరావు, ఎస్ బి 2 ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, అక్కపాక శంకర్ మని, రాజలింగం, ఎన్ పీ చారి, బి ఎన్ చారి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఇ. ఓ కు వరి కుంచల దండ ను అందచేసిన పర్యావరణ ప్రేమికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**భద్రాద్రి రామయ్యకు తుని గ్రామస్తులు పర్యావరణ ప్రేమికులు అయన పాలపర్తి దాలి నాయుడు మరియొక పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావులు రామాలయం కార్య నిర్వహణ అధికారి ఎల్. రమాదేవి ని వారి ఛాంబర్లో కలసి తుని లో హరిత వికాస్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎంతో భక్త శ్రద్ధలతో తయారు చేసిన వరి కుంచల మాలను రామాలయం ప్రధాన ద్వారంన కు అలంకరించుటకు అందజేశారు. ఈ సందర్భంగా ఇ ఓ మాట్లాడుతూ తప్పిని సరిగా మాలను దేవాలయంలో అలంకరిస్తానని మీ సహాయ సహకారాలు మాకు ఎల్లపుడు ఉండాలని డాలి నాయుడు మరియు లయన్ డా. గోళ్ళ భూపతి రావులను అభినందించారు. ఈ సందర్భంగా వీరిద్దరూ మాట్లాడుతూ రాబోయే శ్రీరామనవమి కి ఇంకా పెద్ద మొత్తం లో దండలు అందిస్తామని వీరు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సంపత్, శ్రవణ్ కుమార్, భవాని, కత్తి శ్రీను, శ్రీనివాస రెడ్డి , నంద, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని మర్యాద పూర్వకంగా కలిసిన బీ.సీ ఐక్యవేదిక భద్రాచలం కమిటీ.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29, భద్రాచలంలో ఉన్న సమస్యల గురించి వెల్లడించారు. సమస్యలు విన్న తర్వాత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ ఐక్యవేదిక భద్రాచలం కమిటీ వారికి ఏ సమస్య వచ్చిన ఎల్లవేళలా మీతో నేనుంటా అని బీసీలందరం సంఘటితంగా పోరాటం చేయాలని సంఘటితంగా పోరాటం చేస్తే సాధించ లేనిది ఏదీ లేదని మనందరం కలిస్తేనే ఏదైనా సాధించగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బొల్లి శెట్టి రంగారావు , కో కన్వీనర్, కడియం రామాచారి , మేకల మల్లు యాదవ్ , కొప్పనాతి శాంతా రావు , అనుకోజు నరసింహ చారి , తాళ్ల రవికుమార్,బండారు నాగేశ్వరావు , గండేపల్లి హనుమంతరావు , శ్రీధర సురేష్ కుమార్, చల్లంగి దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29, భద్రాచలం గొల్లగడ్డ రోడ్డు లో బోగాల శ్రీనివాసరెడ్డి ఇంటి దగ్గర గ్రీన్ భద్రాద్రిచే నాటిన మొక్క పడిపోయే స్థితిలో ఉండటాన్ని చూసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి వేరే కదంభం మొక్కను పడిపోయే స్థితిలో ఉన్న మొక్క స్థానంలో బోగాల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద గా నాటారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ప్రెసిడెంట్ ఏ ఉమా శంకర్ నాయుడు ఎక్స్ ప్రెసిడెంట్ బెల్లంకొండ రాంబాబు మరియు ఎక్స్ ప్రెసిడెంట్ బోనాల నాగ సూర్య నారాయణ శ్రీ రెడ్డి సతీష్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లకావత్ గిరిబాబు పరామర్శించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29, ఇటీవల బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మీ మరణించడం తో జూలూరుపాడు మండలం లోని మాచినేనిపేట తండా గ్రామంలో లకావత్ లక్ష్మీ చిత్ర పటానికి నివాళులు అర్పించి లకావత్ గిరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి.

## ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా బెల్లీదే నాగేశ్వర్ ఎన్నిక ప్రమాణస్వీకారం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.
దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం.

మండల.పట్టణ.యువజన నూతన కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవానికి.ముఖ్యఅతిథిగా.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు బెలిదే నాగేశ్వర్ సునీత.మరియు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించినారు.

ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల కోసం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందని.

. ఆర్యవైశ్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలలో పాల్గొని.

వారు వంతు సహాయం చేయాలని అన్నారు. నూతనఅధ్యక్షులుగా ఎన్నికైన బెల్లీదే నాగేశ్వర్ మాట్లాడుతూ. . ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడతానని . వారికి అందుబాటులోఉంటానని మాట్లాడినారు

... ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అమరవాది లక్ష్మి నారాయణ. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ . జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు వీణ. మరియు బెలిద శ్రీను. అమరేందర్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త గజ్జల అమరేందర్. సంతోష్ కుమారి. కమిటీ సభ్యులు సంతోష్. గౌరిశెట్టి రంజిత్ కుమార్. గజ్జల శ్రీధర్. చిన్నం సత్యం. చీకటిమల్ల ఉదయ్. చీకటిమల్ల రాజు. రావుల శివ. బెలిదే సంతోష.

ఈ కార్యక్రమంలో విక్రమ్.

చీకటిమల రాములు బచ్చు శ్రీను కొడితల నాగరాజు.రఘు చీకటిమల్ల హరి. వలిగొండ మండలం



కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా బెల్లీదే. నాగేశ్వర్ ఎన్నిక .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం.

మండల.పట్టణ.యువజన నూతన కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవానికి.ముఖ్యఅతిథిగా.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు బెలిదే నాగేశ్వర్ సునీత.మరియు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించినారు.

ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల కోసం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందని. . ఆర్యవైశ్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలలో పాల్గొని.

వారు వంతు సహాయం చేయాలని అన్నారు. నూతనఅధ్యక్షులుగా ఎన్నికైన బెల్లీదే నాగేశ్వర్ మాట్లాడుతూ. . ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడతానని . వారికి అందుబాటులోఉంటానని మాట్లాడినారు

... ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అమరవాది లక్ష్మి నారాయణ. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ . జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు వీణ. మరియు బెలిద శ్రీను. అమరేందర్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త గజ్జల అమరేందర్. సంతోష్ కుమారి. కమిటీ సభ్యులు సంతోష్. గౌరిశెట్టి రంజిత్ కుమార్. గజ్జల శ్రీధర్. చిన్నం సత్యం. చీకటిమల్ల ఉదయ్. చీకటిమల్ల రాజు. రావుల శివ. బెలిదే సంతోష.

ఈ కార్యక్రమంలో విక్రమ్.

చీకటిమల రాములు బచ్చు శ్రీను కొడితల నాగరాజు.రఘు చీకటిమల్ల హరి. వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల పట్టివేత

వేములపల్లి సికే న్యూస్ డిసెంబర్ 29 :వేములపల్లి మండల కేంద్రంలోని చిన్న చెరువు ప్రాంతంలో ఆదివారం కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని స్థానిక పోలీసువారికీ విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్సై డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేయగ అక్కడ పేకాట ఆడుతున్నటువంటి ఆరుగురి వ్యక్తులలో నలుగురు పట్టుబడగ ఇద్దరు పరారైనట్లు పేకాట ఆడిన ప్రాంతంలో 9400 నగదు, నాలుగు సెల్ ఫోన్లు,నాలుగు మోటార్ సైకిల్ మరియు పేక ముక్కలు స్వాధీనపర్చుకోవడం జరిగిందన్నారు పట్టుబడిన వారిలో జి.రామ్మూర్తి తండ్రి సోమయ్య,చిట్యాల నాగేష్ తండ్రి వెంకన్న,పందిరి శ్రీనాథ్ తండ్రి కోటయ్య,జి.మల్లయ్య తండ్రి సోమయ్య వీరందరిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు

## పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలి

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్



మాడుగులపల్లి సీకే న్యూస్ డిసెంబర్ 29: మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గొర్రెల పెంపకందారుల సంఘాల నల్గొండ జిల్లా కార్యదర్శి ఊరుబండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది ఈ జాతరకు భారతదేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు జాతర దగ్గర పడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని పెద్దగట్టు జాతరకు 100 కోట్లు కేటాయించాలని తక్షణమే పాలకవర్గాన్ని నియమించాలని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకుజాతర జరుగుతుంది కాబట్టి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం మరుగుదొడ్లు పార్కింగ్ రవాణా వ్యవస్థని పటిష్టపరిచేటందుకు సీసీ కెమెరాలు సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు జరిపించాలని స్థానిక అధికారులు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పెద్ద గట్టును అభివృద్ధి పరచాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల నల్లగొండ జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఊరిబిండి సైదులు యాదవ్,తగుళ్ల వెంకన్న, మండల నాయకులు ఆవుల రవి యాదవ్, బొర్రాజు నాగరాజు యాదవ్,కొమ్ము నాగయ్య ఉరిబిండి నాగరాజు తగుల శివ యాదవ్ అశోక్ కునుకుంట్ల వెంకన్న లింగయ్య కొండయ్య వెంకన్న శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు తెలియజేసి వారి ద్వారా ప్రపంచ స్థాయిలో భద్రాచలం పేరు మారు మోగాలి

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29. ఆదివాసి గిరిజనులు ఎక్కువ శాతం నివసిస్తున్న జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లి గిరిజనుల ఆచార వ్యవహారాలు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు భద్రాచలం కు వచ్చే భక్తులకు తెలియజేసి వారి ద్వారా ప్రపంచ స్థాయిలో భద్రాచలం పేరు మారుమోగేలా కృషి చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాల పక్కన టూరిజం స్పాట్ గా నిర్మిస్తున్న రివర్ సైడ్ క్యాంపెనింగ్, గిరిజన కల్చర్ స్టాల్స్ ఏర్పాట్ల నిర్మాణం పనులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వ తో కలిసి ఆయన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 10, 11 తేదీల లో జరిగే సీతారామచంద్ర స్వామి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ జిల్లా యొక్క సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటక దర్శనీయ స్థలాలు తెలిసే విధంగా ముఖ్యంగా గోదావరి కరకట్ట ప్రదేశాలలో రివర్ ఫెస్టివల్ తరహాలో భక్తులకు కనువిందు కలిగేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వచ్చిన భక్తులు వసతి కొరకు అన్ని సౌకర్యాలతో ట్రైబల్ కు సంబంధించిన పాతకాలపు నివాసాలు ఏర్పాటు చేసి వారికి సంబంధించిన సాంప్రదాయమైన వివిధ రకాల నృత్యాలతో పాటు ఆదివాసి సాంప్రదాయక వంటకాలు, వెదురు క్రాఫ్ట్ కడా ఖండాలు టూరిస్టుల కు అందుబాటులో ఉండేలా వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు సాయంత్రం పూట గిరిజన కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని, టూరిస్టులు సరదాగా సేదతీరి ఫోటోలు దిగడానికి సెల్ఫీ పాయింట్ రివర్ క్యాంపైనింగ్ దగ్గర ఏర్పాటు చేయాలని, నాయక్ పోడు, కోయ తెగ, వడ్డరి, కుమ్మరి, మేదరి మరియు క్రాఫ్స్



వస్తువులతో పాటు గిరిజన వంటకాలు, తేనె మరియు తాటి బెల్లం, రాగి జావా, జొన్న జావా వివిధ రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు గిరిజనులు అమ్ముకొని ఉపాధి పొందడానికి 40 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాల్స్ లో ప్లాస్టిక్ వినియోగం లేకుండా ప్రతీది పేపర్ బ్యాగులు పేపర్ కప్పులు పేపర్ ప్యాకింగ్ ను మాత్రమే వాడాలని, వచ్చే నెల 8వ తారీఖు నుండి ఈ యొక్క ప్రక్రియ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రివర్ ఫెస్టివల్ కార్యక్రమం వచ్చే సంవత్సరం మార్చి వరకు కొనసాగిస్తామని, మరల నవంబర్ నుండి ప్రారంభించి ఆరు నెలలపాటు జరిగేలా ప్రణాళికల రూపొందిస్తామని అన్నారు. బొజ్జుగుప్ప గ్రామంలోని పర్యాటక కేంద్రానికి పర్యాటకులు వెళ్లే విధంగా వచ్చేనెల 5వ తేదీ నుండి కరపత్రాలు మరియు బుక్ లెట్స్ పంపిణీ చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఇరిగేషన్, ఐటీడీఏ అధికారులు సమన్వయంతో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ అహ్మద్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వర రావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపిఎం జగదీష్, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడుకొమురవెల్లి మల్లన్న కళ్యాణం

సీకే న్యూస్ డిసెంబర్ 29.. యాదగిరిగుట్ట.. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు.సిద్ధిపేట జిల్లా లోని ( భువనగిరి పార్లమెంట్ పరిధిలో ) కొమురవెల్లి పట్టణం లో కొలువై ఉన్న కోరమీసాల కొమురవెల్లి మల్లన్న ( మల్లిఖార్జున స్వామి ) వారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.
ఆలయ ప్రాంగణంలోని తోటబావి ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మంటపంలో మల్లికార్జునస్వామి కేతలమ్మ, మేడలాదేవీని వివాహం అంగరంగ వైభవంగా సాగింది.
మార్గశిరమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వీరశైవాగమశాస్త్రం ప్రకారం నిర్వహించే కల్యాణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి.
మల్లన్న కల్యాణానికి స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, %మీూా% లు పల్ల రాజేశ్వర్ రెడ్డి, %జఎ% మల్లారెడ్డి, మాజీ %మీూా%, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, %దీజ% కమిషన్



మెంబెర్ బాల లక్ష్మి గార్ల తో పాటు అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు.
దేవదేవుల కల్యాణాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని వసతులు కల్పించారు.

# ఈజీఎస్ చెట్ల పెంపకంలో పనిచేస్తున్న కూలీలకు వేతనం పెంచాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు**



**పెబ్బేరు డిసెంబర్29 (సి కే న్యూస్)**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చెట్ల పెంపకంలో పనిచేస్తున్న కూలీలకు వేతనం పెంచాలని అలాగే కూలి దినాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో జిల్లా కన్వీనర్ గౌరయ్య ఆధ్వర్యంలో పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వాచర్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గత పది సంవత్సరాల నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నర్సరీల పెంపకం మరియు నాటిన చెట్ల సంరక్షణ చేస్తున్న వాచర్లకు ప్రత్యేకంగా జాబ్ కార్డులు లేకపోవడం మూలంగా వారు పని చేస్తున్న 100 రోజులు పూర్తి కాగా ఇతరులపై ఆధారపడి పని చేయడం మూలంగా చేసిన కష్టము చేతికి రాకపోగా ప్రతి వ్యక్తి చేసిన కష్టం వేలాది రూపాయలు చేతికందడం లేదని,అంతేగాకుండా పనిచేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురైన రోజు నుంచి ఆ కూలి కోలుకునేంతవరకు హాజరు వేయాల్సి ఉన్నా, ప్రమాదపు డబ్బు రాకపోవడం మూలంగా సొంతగా అప్పులు చేసి ఆరోగ్యాన్ని చూయించుకుంటున్నారని ఆయన అన్నారు. కాబట్టి వాచర్లుగా పనిచేస్తున్న కూలీలకు సంవత్సరం కి 250 రోజుల పని దినాలు కల్పించి ప్రభుత్వం ప్రత్యేకంగా జాబు కార్డు జారీ చేయాలని , వాచర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మరియు ప్రమాదానికి గురైతే ఆరోగ్యం బాగుకై ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కనీస సౌకర్యాల వస్తువుల రేట్లు తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో వాచర్లుగా నిరంతరం పనిచేస్తున్న కూలీకి రోజు 600 రూపాయలు ఇవ్వాలని,ఇట్టి డబ్బులను వారానికి ఒకసారి వారి వారి అకౌంట్లో జమ నిరంతరం కొనసాగింపు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కథలయ్య,మొగిలయ్య,బాల పీరు,చెన్నమ్మ,చింతలమ్మ, మన్నెమ్మ,చక్కరయ్య,నాగన్న,దస్తగిరి,ఆడెం లక్ష్మీ,సవారన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట డిసెంబర్ 29( సికే న్యూస్ ) యాదగిరిగుట్ట**
రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు.పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా బింగి బాలరాజు,ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ,బింగి నగేష్ ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం కార్యవర్గ సభ్యులకు సహచర సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్,కటకం పెద్ద వెంకటేష్, బింగి రమేష్, లోక శ్రీశైలం,కటకం చిన్న వెంకటేష్, బల్ల సుదర్శన్,నల్ల అశోక్,బల్ల మురళితదితరులు ఉన్నారు.

# బ్లాక్ బెల్ట్ 3వ డాన్ సాధించిన అహ్మద్ ఖాన్

**రాష్ట్ర, జాతీయస్థాయి టోర్నమెంట్ లలో పథకాలు సాధించి షాద్ నగర్ ఘనత చాటిన అహ్మద్ ఖాన్**







**సి కె న్యూస్ షాద్ నగర్: డిసెంబర్ 29 :**అతనో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అమానుల్లా ఖాన్ దంపతులకు నాలుగవ కుమారుడైన అహ్మద్ ఖాన్ కు చిన్నప్పటినుండి కుంగ్ ఫు, కరాటే అంటే ప్రాణం.ఎలాగైనా దానిని నేర్చుకోవాలని కసితో రోజు షాద్ నగర్ కు వచ్చి ఇక్కడ బాలరాజ్ మాస్టర్ వద్ద శిక్షణ తీసుకొని అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి కుంగ్ ఫు టోర్నమెంట్ లలో పాల్గొని ఎన్నో పథకాలు, ట్రోఫీ లు గెలిచి షాద్ నగర్ పేరును జాతీయ స్థాయి లో నిలబెట్టాడు.తాను నేర్చుకున్న కుంగ్ ఫు క్రిడను తనతో ఆగిపోకుండా ఇంకెంతో మందికి నేర్పాలనే దృఢసంకల్పం తో తన మాస్టర్ బాలరాజ్ తో కలిసి న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ స్థాపించి పిల్లలకు, పెద్దలకు, ఆడపిల్లలకు, స్కూల్ విద్యార్థులకు కుంగ్ ఫు నేర్పుతు వారిని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి టోర్నమెంట్ లకు తీసుకెళ్లి మన షాద్ నగర్ కు ఎన్నో పథకాలు, ట్రోఫీ లు తీసుకొచ్చాడు. అంతటితో ఆగకుండా తనుకూడా కుంగ్ ఫు లో అరితేరుతూ ఇప్పుడు బ్లాక్ బెల్ట్ 3 %తీస% డాన్ గెలుపొంది ట్రోఫీ, సర్టిఫికెట్ కైవసం చేసుకున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం అతనిని గుర్తించి సహాయ సహకారాలు అందిస్తే షాద్ నగర్ నియోజకవర్గం పేరు ను అంతర్జాతీయ స్థాయి లో నిలబెట్టడం పెద్ద అతిశయోక్తి కాదు.

## కోడిపందాల స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరో సారి మెరుపు దాడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**
బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగార్ గ్రామ శివారు లో కోడి పందాలు నడుస్తుండగా అట్టి స్థావరం పై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఆరు కోడిపుంజులు సుమారు 17 వేల నగదు దొరికినట్టు సమాచారం. మండలంలో వారం గడకవక ముందే 2వ సారి మెరుపు దాడి.... ఈ దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ రమాకాంత్, జిల్లా టాక్స్ ఫోర్స్ ఎస్ ఐ ప్రవీణ్, ఎస్ ఐ రామారావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# అంబులెన్సులో ప్రసవం...తల్లి బిడ్డ క్షేమం



**పెబ్బేరు డిసెంబర్29 (సి కె న్యూస్)**108 అంబులెన్సులో మహిళ ప్రసవించిన సంఘటన పెబ్బేరు మండల పరిధిలో చోటుచేసుకుంది.పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రేణుకకు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చేశారు.చిన్నంబావి 108 సిబ్బంది అంబులెన్స్ తో రేణుక ఇంటికి చేరుకొని పెబ్బేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది.ఈమెకు ఇది మూడో సంతానం.పురిటి నొప్పులు పడుతున్న రేణుక ప్రసవించడానికి టెక్నీషియన్ శ్రీధర్,పైలెట్ రాఘవేంద్ర తగిన చర్యలు తీసుకున్నారు.తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.ప్రసవం అనంతరం తల్లి బిడ్డను పెబ్బేరు పిహెచ్ సీకి తరలించారు.రేణుక కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే



**సీకే న్యూస్ డిసెంబర్ 29 యాదగిరిగుట్ట..**యాదగిరిగుట్టలో. %×చీఖజ% యాదాద్రి భువనగిరి జిల్లా నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య లి... భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుబంధ సంఘం, భారత దేశానికి స్వాతంత్రం రాకముందే, కార్మికుల అవసరాల కోసం పుట్టిన కార్మిక సంఘం,లి%×చీఖజ% యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ను ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,వర్కింగ్ ప్రెసిడెంట్ %హీూ%. ఎజాస్, ముదిగొండ శ్రీకాంత్. ఆధ్వర్యంలో..యాదాద్రి భువనగిరి జిల్లా %×చీఖజ%వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ. కాంగ్రెస్ పార్టీ అని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో %×చీఖజ% పాత్ర చాలా కీలకం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో నేను ఎప్పుడూ ముందంజలో ఉంటానని,%×చీఖజ% బలోపేతానికి నా సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు.%×చీఖజ% నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి కార్మికుడు %×చీఖజ% లో సభ్యత్వం తీసుకోవాలని, రాజకీయాలకతీతంగా కార్మికుల హక్కుల పోరాడాలని సూచించారు. %×చీఖజ% జాతీయ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి. మన నియోజకవర్గం కావడం మన నియోజకవర్గ కార్మికులకు వరం లాంటిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో %×చీఖజ ఐ×ూు% ప్రెసిడెంట్ సుడుగు జీవన్ రెడ్డి,%×చీఖజ% సీనియర్ నాయకులు ఎగ్గిడి యాదగిరి, %×చీఖజ% సి ఎస్ టి ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఇప్ప. ప్రభాకర్, నాయకులు బి.చంద్రం, %+%.లింగం ఎండి మాజీద్, గుర్రం నాగరాజు, కొరుటూరు సిద్ధులు, ఆలేటి వెంకటేష్, సిహెచ్ యాదగిరి మరియు %×చీఖజ% 150 మంది కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సంతోష వాతావరణంలో కాలండర్ ఆవిష్కరణ జరిగింది..

# ప్రజల సంతోషమే తన సంతోషంగా పనిచేసే ముఖ్యమంత్రి దొరకడం ప్రజల అదృష్టం - ప్రత్తిపాటి

**ఆదివారం తన నివాసంలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి**



**చిలకలూరిపేట ఇన్చార్జ్ సీ కే న్యూస్ ప్రతినిధి,** పల్నాడు జిల్లా:నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి వైద్యసహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అదించడం జరిగింది. ఆధివారం తన నివాసంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు 21 మందికి రూ.23.25 లక్షల విలువైన చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంతోషమే తన సంతోషంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తు న్నారని, ప్రజల గురించి, రాష్ట్రం గురించి ఇంతగొప్పగా ఆలోచించే నాయకుడు మనకు దొరకడం నిజంగా ఏపీ ప్రజల అదృష్టమన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఎవరూ దిగులు పడాల్సిన పనిలేదని, గత ప్రభుత్వంలో మాదిరి ఎవరూ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఆస్తులు అమ్ముకోవడం.. అప్పులు చేయడం వంటివి కూటమి ప్రభుత్వంలో చేయాల్సిన పనిలేదన్నారు. ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు, పాలనాపరమైన సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం త్వరలోనే కొత్త పరిష్కారవేదిక ఏర్పాటు చేయనుందన్నారు. అందరి చేతిలో ఉండే మొబైల్ లోని వాట్సాప్ ఫీచర్ ద్వారానే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేలా వివిధ శాఖలను అనుసంధానిస్తూ, ప్రభుత్వం త్వరలోనే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకురానుందన్నారు. సాంకేతికను పాలనా పరమైన అంశాలకు జోడించడం ద్వారా ఇటు ప్రజలకు మేలు జరగడంతో పాటు, అటు రాష్ట్రాభివృద్ధి కూడా పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, జాలాది సుబ్బారావు, మురకొండ మల్లిబాబు తదితులున్నారు.

## చెవులు కుట్టు పుట్టు వెంట్రుకలు వేడుకకు హాజరైన టీజేఎంయు భద్రాద్రి జిల్లా కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**
పాల్వంచ శాంభవి ఫంక్షన్ హాల్లో గుగులోతు గోపాల్ కృష్ణ సునీత దంపతుల కుమార్తె భువనేశ్వరి దేవి కు చెవులు కుట్టు పుట్టు వెంట్రుకల వేడుక పాల్వంచ జగన్నాథపురం పెద్దమ్మ గుడి సన్నిధిలో శాంభవి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి టీజేఎంయు జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ దంపతులను భువనేశ్వరి దేవి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కొప్పుల రమేష్, పాల్గొన, గుమ్మడి మహేష్, భూపతి శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమాలు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ చైనాల మధ్య పరిస్థితులు మెరుగవుతున్నాయని అనుకుంటున్న తరుణంలో చైనా తన వంకర బుద్ధిని మరోసారి బయట పెట్టుకుంటుంది. భారత్‌తో ఉన్న సరిహద్దుల వెంబడి చైనా ప్రాభల్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. భూటాన్‌లోని డోక్లామ్ సమీపంలో భారత్-చైనా ప్రతిష్టంభన ఏర్పడిన దాదాపు 8 సంవత్సరాల తర్వాత, వ్యూహాత్మక ప్రదేశానికి సమీపంలో చైనా గ్రామాలను నిర్మిస్తోంది. ఇప్పటికే, సుమారు 22 గ్రామాలను నిర్మించినట్లు ఉపగ్రహ డేటాలో గుర్తించారు.ఈ 22 గ్రామాల్లో 8 గ్రామాలు భూటాన్‌లోని డోక్లామ్ పీఠభూమికి దగ్గరగా ఉన్నాయి. ఈ గ్రామాలు భారత సరిహద్దుకు సమీపంలో? చైనా క్లెయిమ్ చేస్తున్న వ్యూహాత్మక లోయల్లో, కొండల్లో ఉన్నట్లు తెలుస్తోంది. "చికెన్ నెక్" అనే పేరుతో పిలిచే సిలిగురి కారిడార్‌కు ఇది దగ్గరగా ఉంది. ఈ ప్రాంతం? భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుండి ఈశాన్య భారతదేశానికి వెళ్లే ఎంట్రీ ద్వారంగా పిలుస్తారు. అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాల ప్రకారం, 2020 నుండి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా గ్రామాలు కనిపిస్తున్నాయి. అలాగే, ఈ గ్రామాలకు సమీపంలో చైనా సైనిక స్థావరాలు, అవుట్‌పోస్టులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.భూటాన్ భూభాగంలో చైనా నిర్మించిన అతిపెద్ద గ్రామాల్లో జివు అనే గ్రామం ఒకటి. నివేదికల ప్రకారం, ఈ గ్రామం సాంప్రదాయ భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని పచ్చిక బయళ్లలో త్షేతాంగ్ఖా అని పిలిచే ప్రాంతంలో అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు ఎటువంటి కచ్చితమైన సమాచారం అందుబాటులోకి రాలేదు. అయితే, 2017లో భారత్-చైనా సరిహద్దు సమస్యలో భాగంగా ఈ భూభాగంలో ప్రతిష్టంభన ఏర్పడింది. భారత్-చైనా-భూటాన్ దేశాల మధ్య ఉన్న డోంగ్లాంగ్ ట్రైజంక్షన్ ఇది. డోక్లామ్‌పై భూటాన్-చైనాల మధ్య కూడా వివాదం ఉంది. కానీ, ఇది భారత్‌కు అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతం. ఈ సరిహద్దుకు సమీపంలోని డోంగ్లియాంగ్ కాయోచాంగ్ అనే ప్రదేశం పక్కన ఉన్న డోక్లామ్‌లో చైనా నిర్మాణాలున్నాయనే కారణంతో భారత సాయుధ దళాలు, పీపుల్స్ లిబరేషన్ మిలిటరీ ఆఫ్ చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొంది.డోక్లామ్‌లో చైనా సైన్యం వివాదాస్పద ప్రదేశంలో రోడ్డు నిర్మాణం చేపట్టి? భారత్ వైపుగా దాన్ని నిలిపేసింది. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. నిర్మాణం ఆపాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామం తర్వాత, 2017 జూన్ 16 నుంచి భారత్-చైనా సైనికుల మధ్య 73 రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 2017 ఆగస్టు 28న విదేశీ వ్యవహారాల శాఖల ముఖాముఖి చర్చల తర్వాత ఈ ప్రాంతం నుండి వైదొలగుతున్నట్లు చైనా ప్రకటించింది.ఇక, భారత్-చైనా మధ్య ప్రతిష్టంభన ముగిసే సమయానికి రెండు దేశాల సైనిక బలగాలు ఈ ప్రాంతం నుండి వెనక్కి తగ్గడానికి ఒప్పుకున్నాయి. కానీ, ఇటీవలి సంవత్సరాల్లో సేకరించిన ఉపగ్రహ చిత్రాలు చైనా అసలు స్వరూపాన్ని మరోసారి బయటపెట్టాయి. డోక్లామ్ చుట్టూ చైనా నిర్మాణాలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మాత్రం ఇప్పటి వరకూ స్పందించ లేదు. నిజానికి, చికెన్ నెక్ అని పిలుస్తున్న ఈ ప్రాంతం భారతదేశానికి చాలా ముఖ్యమైన ప్రాంతం. ప్రత్యేకించి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా నిర్మాణాలు? చికెన్ నెక్ అయిన సిలిగురి కారిడార్‌ను కలిపే ప్రమాదం పెరుగుతుంది. ఇది భారతదేశంలోని ఇరుకైన కారిడార్‌లలో ఒకటి.పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి చుట్టూ ఉన్న చికెన్ నెక్ భూభాగాన్ని భౌగోళిక-రాజకీయ, భౌగోళిక-ఆర్థిక కారిడార్‌గా పేర్కొంటారు. ఇది ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలను భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలకు కలిపే కీలక ప్రవేశ ద్వారం. ఇక్కడ చైనా ప్రాభల్యం పెరిగితే అది ఈశాన్య భారత్‌లో ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఇప్పటికే, మణిపూర్ అల్లర్లలో చైనా హస్తం ఉందనే సందేహాల మధ్య ఇక్కడ చైనా ఉనికి మరింత ప్రమాదాన్ని సృష్టించే అవకాశం ఉంది.ఇటీవలి సంవత్సరాలలో, భూటాన్ అధికారులు కూడా భూటాన్ భూభాగంలో చైనీస్ నివాసాల ఉనికిని ఖండించారు. 2016 నుండి, భూటాన్ కూడా చైనాలో భాగమేనని చైనా మొండిగా వాదిస్తోంది. ఈ భూభాగంలో మొదటిసారిగా ఒక గ్రామాన్ని నిర్మించినప్పుడు కూడా భూటాన్ వ్యతిరేకించింది. కానీ, చైనా కార్యకలాపాలను మాత్రం నిలువరించలేకపోయింది. తర్వాత, పరిణామంలో? చైనా అధికారులు 22 గ్రామాల్లో 2 వేల 284 రెసిడెన్షియల్ యూనిట్లను పూర్తి చేశారు. అలాగే, దాదాపు 7 వేల మందిని ఆ గ్రామాల్లోకి పంపించి, పూర్తి స్థాయి గ్రామాలుగా తీర్చిదిద్దారు. దీనిపైన, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ పరిశోధకులు? "ఫోర్స్‌ఫుల్ డిప్లమసీ: చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్" అనే ప్రత్యేక రిపోర్టును తయారు చేశారు.చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్"లో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. గతంలో భూటాన్‌లో ఉన్న భూభాగంలో? చైనా దాదాపు 825 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ భూభాగం భూటాన్ మొత్తం భూభాగంలో 2% కంటే కొంచెం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గ్రామాల్లో? చైనాకు చెందిన అధికారులు, నిర్మాణ కార్మికులు, బోర్డర్ పోలీసులు, సైనిక సిబ్బంది నివాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ గ్రామాలన్నీ చైనాలోని పట్టణాలకు వెళ్లే రోడ్లతో అనుసంధానించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.ఇక, 2023 ప్రారంభం నుండి ఈ ప్రాంతంలో మరో ఏడు కొత్త స్థావరాలు నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ అనుబంధ ప్రాంతాల్లో మరింత వేగంగా ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే, ఇందులో మూడు గ్రామాలను పట్టణాలుగా అప్‌గ్రేడ్ చేయబోతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ చర్యలతో ముందుగా? భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని డోక్లామ్ పీఠభూమి, పరిసర ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, చైనా లక్ష్యంగా తెలుస్తోంది. వీటిని ఆక్రమించుకున్న తర్వాత భారత్‌లోని పలు ఈశాన్య ప్రాంతాలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.డోక్లామ్ సమీపంలో చైనా చర్యలు ఒక్క భారతదేశానికే కాదు.. భూటాన్ సార్వభౌత్వానికి కూడా సవాలుగా ఉంది. ఇప్పటికే భూటాన్‌లోని చాలా వరకూ భూభాగాన్ని చైనా ఆక్రమించేసింది. ఇప్పుడు, చైనా గ్రామాల నిర్మాణం పేరుతో అటు భూటాన్ భూభాగాన్ని స్వాధీనంలోకి తెచ్చుకుంటూనే? మరోవైపు, భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తోంది. ఇటీవల, చైనా-భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగవుతున్నాయనే తరుణంలో ఇలాంటి రెచ్చగొట్టే చేష్టలు మరింత ఆందోళనను కలిగిస్తున్నాయి.ఈ ఏడాది అక్టోబర్ 21న, ఒంఅలో ఘర్షణ పాయింట్లుగా ఉన్న డెమ్‌చోక్, డెప్సాంగ్ వద్ద ఫ్రంట్‌లైన్ దళాలను విడదీయడానికి రెండు దేశాలూ ఒక అవగాహనకు వచ్చాయి. రెండు రోజుల తర్వాత, భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాలో బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కలుసుకున్నారు. దీనితో, సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి? ద్వైపాక్షిక సంబంధాలను నార్మలైజ్ చేయడానికి రెండు దేశాల యంత్రాంగాలు అంగీకరించారు. తాజాగా, డిసెంబర్ 18న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌ని కలిశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ కూడా చేశారు. సరిగ్గా, ఇలాంటి తరుణంలోనే చైనా మళ్లీ తన వంకర బుద్ధిని చూపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మరోసారి చైనా, భారత్ మధ్య సంబంధాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40-50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# 2024లో మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమా ఏదంటే?



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా టాలీవుడ్ లో అనేక సినిమా రిలీజ్ అయ్యాయి. కొన్ని చిత్రాలు మాత్రమే ప్రేక్షకులను అలరించి, బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి. వాటిల్లో పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటిన సినిమాలు కూడా ఉన్నాయి. తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ మంచి వసూళ్లు సాధించాయి. 'హను-మాన్', 'కల్కి 2898 %ూణ%', 'దేవర పార్ట్ 1', 'పుష్ప 2: ది రూల్' వంటి నాలుగు తెలుగు చిత్రాలు 2024లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ మూవీస్ లిస్టులో ఉన్నాయి. 'టిల్లు స్క్వేర్', 'లక్కీ భాస్కర్', 'సరిపోదా శనివారం' లాంటి సినిమాలు వంద కోట్ల క్లబ్ లో చేరాయి.

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా విడుదలైన 14 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ₹1,500 కోట్లకి వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టింది. కేవలం హిందీలోనే 645 కోట్ల నెట్ కలెక్షన్స్(16 రోజుల్లో) అందుకొని, వందేళ్ల బాలీవుడ్ సినీ ఇండస్ట్రీ చరిత్రను తిరగరాసింది. ఇక ప్రభాస్ నటించిన 'కల్కి' మూవీ ప్రపంచ వ్యాప్తంగా 1100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయగా.. జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర 1' చిత్రం 520 కోట్లు కలెక్ట్ చేసింది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాలు భారీ వసూళ్లను రాబట్టినప్పటికీ, సినిమా నిర్మాణ వ్యయం ఇతరత్రా విషయాలను లెక్కలోకి తీసుకొని చూస్తే.. 2024లో 'హనుమాన్' మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమాగా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.

ట్రేడ్ అనలిస్ట్ ప్రకారం, 'పుష్ప 2' మేకింగ్ కోసం సుమారు ₹500 - 600 కోట్ల బడ్జెట్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఈ సినిమా ₹1600 కోట్లు వసూలు చేసిందని అనుకుంటే 166 - 220% లాభ శాతం వస్తుంది. 'హను-మాన్' విషయానికొస్తే, దాదాపు రూ.40 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ₹300 - 350 కోట్లు వసూలు చేసింది. అంటే 650 - 775% లాభ శాతం వస్తుంది. ఈ విధంగా లెక్కించి చూస్తే 'పుష్ప 2' మూవీ కంటే 'హనుమాన్' చిత్రానికి ఎక్కువ ప్రాఫిట్ పర్సంటేజ్ వస్తుంది. కాబట్టి తక్కువ బడ్జెట్‌తో తీసి ఎక్కువ లాభాలు పొందిన 'హనుమాన్' ఈ ఏడాదికి అత్యంత లాభదాయకమైన తెలుగు సినిమా అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

కానీ ఇక్కడ లాభ శాతాన్ని కాకుండా లాభాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే మాత్రం.. 'పుష్ప 2' ఈ ఏడాది నిర్మాతలకు అత్యధిక ప్రాఫిట్స్ తెచ్చిపెట్టిన సినిమాగా నిలుస్తుంది. ఇంకా ఈ చిత్రం థియేటర్లలో ప్రదర్శించబడుతోంది కాబట్టి, లాంగ్ రన్ లో మరిన్ని కలెక్షన్స్ వస్తాయి. ఇప్పటికే దాదాపు అన్ని ఏరియాలలో బ్రేక్ ఈవెన్ అయిపోయింది. ఫైనల్ గా థియేట్రికల్ రెవెన్యూ ఎంత వస్తుందనేది పక్కన పెడితే, నాన్-థియేట్రికల్ రూపంలో నిర్మాతల అకౌంట్ లోకి భారీ మొత్తం వచ్చి చేరింది. ఈ మూవీ డిజిటల్, శాటిలైట్ అండ్ మ్యూజిక్ రైట్స్ రికార్డ్ స్థాయి ధరలకు అమ్ముడుపోయినట్లు వార్తలు వచ్చాయి. పెట్టుబడి, ఇతర ఖర్చులు తీసేసినా ప్రొడ్యూసర్స్ హ్యూజ్ ప్రాఫిట్స్ లో ఉన్నట్లే. సో ఏవిధంగా చూసుకున్నా 2024లో 'పుష్ప 2: ది రూల్' మోస్ట్ ప్రాఫిటబుల్ తెలుగు సినిమాగా పేర్కొనవచ్చు.



శ్రీలీల అద్భుతమైన పోజులు



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు

# స్టార్ ఛాన్సుల కోసం సంయుక్త మాస్టర్ ప్లాన్..!

ఈ ఇయర్ సార్ విరూపాక్ష సినిమాలతో సూపర్ హిట్ అందుకున్న మలయాళ భామ సంయుక్త ఆల్రెడీ అంతకుముందు చేసిన రెండు సినిమాలతో కూడా అదే రిజల్ట్ అందుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో సూపర్ హిట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకున్న ఈ అమ్మడు కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది.

ప్రస్తుతం కళ్యాణ్ రామ్ డెవిల్ లో అమ్మడు నటిస్తుంది. ఆ సినిమాతో పాటుగా బ్రో సినిమాలో కూడా కనిపిస్తుందని టాక్. తనకు పడిన హిట్లు ఆమెకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఏర్పడేలా చేసినా స్టార్ ఛాన్స్ లు అందుకోవడంలో మాత్రం వెనకబడింది సంయుక్త.

అదేంటి మొదటి సినిమానే పవర్ స్టార్ ఛాన్స్ అందుకుంది కదా అనుకోవచ్చు. ఆ సినిమాలో సంయుక్త రానా భార్యగా నటించింది. భీమ్లా నాయక్ సినిమా స్టార్ సినిమానే అయినా సంయుక్త ఖాతాలోకి రాదు. ఇక మిగిలిన సినిమాల్లో తమిళ స్టార్ హీరో ధనుష్ తో చేసినా ఆ క్రేజ్ కోలీవుడ్ లో వర్క్ అవుట్ అవుతుంది కానీ తెలుగులో కాదు. తెలుగు స్టార్స్ తో నటించాలని బలంగా ఫిక్స్ అయిన సంయుక్త ఇక మీదట గ్లామర్ రోల్స్ అయినా ఓకే అనేస్తుందని తెలుస్తుంది.

స్టార్ సినిమాల్లో హీరోయిన్స్ కొన్నిసార్లు సాంగ్స్ కే పరిమితం అవ్వాల్సి వస్తుంది. అలా అయినా కూడా తనకు ఓకే అనేస్తుంది అమ్మడు. అయితే సంయుక్త పర్ఫార్మెన్స్ గురించి తెలిసిన దర్శక నిర్మాతలు స్టార్ సినిమా అయినా కూడా ఆమెకు మంచి పాత్ర ఉండేలా చూస్తున్నారు. సంయుక్త మాత్రం స్టార్ ఛాన్స్ ల కోసం తనని తాను మార్చుకునేందుకు కూడా రెడీ అనేస్తుంది. డెవిల్ హిట్ పడితే మాత్రం కచ్చితంగా సంయుక్త కి స్టార్ హీరోల అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

ప్రస్తుతం తను చేస్తున్న సినిమాలన్నీ హిట్ అవుతుండటంతో టాలీవుడ్ లక్కీ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది సంయుక్త మీనన్. ఈ క్రమంలోనే స్టార్ సినిమాల్లో కూడా భాగం అయితే స్టార్ రేంజ్ కి వెళ్లే



ఛాన్స్ ఉంటుంది. రీసెంట్ గా వచ్చిన శ్రీ లీల వరుస స్టార్ సినిమాలు చేస్తుండటం తో సంయుక్త కూడా వారిని టార్గెట్ చేస్తుంది. తెలుగులోనే కాదు తమిళ్ లో కూడా సంయుక్త వరుస అవకాశాలు అందుకుంటుంది. అయితే తన మాతృ భాష మలయాళంలో మాత్రం అమ్మడికి ఛాన్స్ లు వస్తున్నా టాలీవుడ్ మీదే అమ్మడు ఎక్కువ ఫోకస్ చేసినట్టు తెలుస్తుంది.